RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి121 పేజీలు 04 బుధవారం15అక్టోబర్2025




# విశాఖలో ఏఐ హబ్

మన సాక్షి గొంతుక డెస్క్ విశాఖలో వన్ గిగావాట్ సామర్థ్యం గల ఏఐ హబ్ను ఏర్పాటు చేయనున్నారు. అందుకోసం ఐదేండ్లలో రూ.1,33,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు గూగుల్ ముందుకు వచ్చింది. మంగళవారం నాడిక్కడ తాజ్మాన్ సింగ్ హౌటల్లో జరిగిన కార్యక్రమంలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ ప్రతినిధుల మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. ఇది ప్రపంచ వ్యాప్తంగా 12 దేశాలలో ఉన్న ఏఐ సెంటర్స్ నెట్వర్క్లో భాగంగా ఉంటుందన్నారు. భారతదేశంలో తాము నిర్మించే అతి పెద్ద ఎఐ కేంద్రం ఇదేనని తెలిపారు. దీనిద్వారా విశాఖపట్నాన్ని ప్రపంచ స్థాయి కనెక్టివిటీ హబ్గా అభివద్ధి చేయబోతున్నామని అన్నారు



# వాట్సాప్‌లోనే శ్రీవారి దర్శనం టికెట్లు బుకింగ్

మన సాక్షి గొంతుక డెస్క్ తిరుపతి దేవస్థానం కొత్త వాట్సాప్ సదుపాయాన్ని ప్రారంభించింది. భక్తులు 9552300009 నంబర్‌ను సేవ్ చేసి హాయ్ అని మెసేజ్ చేస్తే, చాట్‌బాట్ ద్వారా దర్శన టిక్కెట్లు, సేవా రిజర్వేషన్లు, వసతి, టోకెన్లు, క్యూలైన్ లైవ్ స్టేటస్, శ్రీవాణి టికెట్లు, డిపాజిట్ రీఫండ్ వంటి వివరాలు తెలుసుకోవచ్చు.బుక్ చేసిన తర్వాత, వివరాలు డౌన్‌లోడ్ చేసి ప్రింట్ చేయవచ్చు. దీని ద్వారా భక్తులు సులభంగా, వేగంగా తిరుమల సమాచారాన్ని పొందవచ్చు.




# ఏపీలో రంగంలోకి కొత్త అంబులెన్సులు..

మన సాక్షి గొంతుక డెస్క్ కూటమి ప్రభుత్వం టెండరు నిబంధనల్లో పేర్కొన్న ప్రకారం సిద్ధమైన ఈ కొత్త అంబులెన్సులను త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నారు.గత ప్రభుత్వ పాలనలో నీలం రంగు, ఆకువచ్చ రంగుతో అంబులెన్సులు ఉండేవి. కేంద్ర ప్రభుత్వ నేషనల్ అంబులెన్స్ కోడ్ ప్రమాణాలనుసరించి ఈ కొత్త 190 అంబులెన్సులపై తెలుపు, ఎరుపు రంగులు ప్రధానంగా ఉన్నాయి. అన్ని రాష్ట్రాల్లోని 108 అంబులెన్సులపై ఇవే రంగులుండాలని కేంద్ర ప్రభుత్వ నేషనల్ అంబులెన్స్ కోడ్ స్పష్టం చేసింది.

# రెండోసారి డీసీసీ పదవి నో.

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రస్తుతం డీసీసీలుగా పని చేస్తున్న వారికి ఎట్టి పరిస్థితుల్లో రెండోసారి అవకాశం లేదని ఏఐసీసీ వ్యవహారాల ఇన్?చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.డీసీసీ అధ్యక్షులుగా దరఖాస్తులు చేసుకునే వారు కనీసం 5 ఏళ్ల పాటు నిరంతరంగా పార్టీలో క్రమశిక్షణతో పని చేసి ఉండాలని అలా లేని వారిని ఏఐసీసీ పరిశీలకులే తొలగిస్తారని వెల్లడించారు.పార్టీకి సంబంధించిన ప్రజా ప్రతినిధుల దగ్గర బంధువులకు కూడా అవకాశాలు లేవని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళ నాయకులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. డీసీసీల ఎంపిక కోసం అధిష్టానం పంపించిన ఏఐసీసీ పరిశీలకులతో ఏ నాయకులు వ్యక్తిగత సంభాషణలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. జిల్లాలోని సమావేశాలు అక్కడి నాయకుల ఇళ్లల్లో, వారి స్వంత కార్యాలయాల్లో పెట్టరాదని కేవలం పార్టీ కార్యాలయం లేదా అందరికీ అందుబాటులో ఉండే ప్రాంతంలోనే సమావేశాలు నిర్వహించాలన్నారు.



# ఓ అధికారి నేను రహదారిని నన్ను కాపాడండి.

## నాకోసం ప్రజలు టాక్స్‌లు కడుతున్నారు.

### గుంతలతో ప్రమాదకరంగా మారిన కోళ్లపడకల్ శంషాబాద్ ప్రధాన రహదారి



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని కోళ్లపడకల్ నుండి శంషాబాద్ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో గాంధీనగర్ తండా వద్ద గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా రహదారి గుంతలతో నిండిపోయింది.దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా రాత్రి సమయంలో గుంతలు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల పలువురు బైక్ సవారీలకు ప్రమాదాలు సంభవించాయి.ఈ విషయంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాకోసం ప్రజలు టాక్స్‌లు కడుతున్నారు, ఓ అధికారి నేను రహదారిని, నన్ను కాపాడండి సార్! రోజు ప్రయాణించే ప్రయాణికులు అన్ని విధాల అధికారులను వేడుకుంటున్నారు.స్పందించని మహేశ్వరం,అధికారులు మరియు ప్రభుత్వం,తక్షణమే చర్యలు తీసుకుని రహదారి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు



# అన్ని కాలనీల సమస్యలను పరిష్కారిస్తాం: కేఎల్ఆర్

### మాజీ కార్పొరేటర్ల పెత్తనంపై కిచ్చెన్న ఆగ్రహం

### సప్తగిరి కాలనీకి త్వరలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ




(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము బాలాపూర్ మండల కేంద్ర ంలో బడంగ్ పేట కార్పొరేషన్ లో మాజీ కార్పొరేటర్లు ఇంకా పెత్తనం చెలాయించటంపై మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో శ్రీ సప్తగిరి కాలనీ వాసులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్, గుడికి దారి గురించి చర్చించారు. సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ సహా ఇతర అధికారులను కేఎల్ఆర్ కోరారు.ఏ సమస్యలు ఉన్నా... అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కాలనీవాసులకు కేఎల్ఆర్ సూచించారు. మాజీ కార్పొరేటర్ల పెత్తనం, వసూళ్లు చేస్తే పోలీసులు, అధికారులకు కంప్లైట్ చేయాలని లక్ష్మారెడ్డి చెప్పారు.త్వరలోనే సప్తగిరి కాలనీని సందర్శించి సమస్యలు తెలుసుకుంటానని కిచ్చెన్న హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ సప్తగిరి కాలనీ వాసులు సహా బడంగ్ పేట కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పేదవారికి హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని... నడికుడ శివ:

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలో పేద ప్రజల ఆరోగ్య రక్షణ కోసం విప్రో సంస్థ సహకారంతో హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు మహేశ్వరం నియోజకవర్గం ఐ.ఎన్.టి.యు.సి కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విప్రో కంపెనీ ప్రోగ్రాం మేనేజర్ అర్చన ని ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాల్లో పేద ప్రజలకు వైద్య సదుపాయాలు అందించేందుకు విప్రో వంటి సంస్థలు ముందుకు రావడం సమాజానికి ఆదర్శమని అన్నారు.దీనికి ప్రోగ్రాం మేనేజర్ అర్చన సానుకూలంగా స్పందిస్తూ,త్వరలోనే మండలంలోని ఎంపికైన గ్రామాల్లో హెల్త్ క్యాంప్‌లు నిర్వహించే ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు.

# రోడ్డుకిరువైపుల వాహనాలు నిలుపరాదు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారికి ఇరువైపుల భారీ వాహనాలను నిలుపడం వలన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని అటుగా వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నందున రోడ్ పైన,రహదారికి పక్కన అకారణంగా వాహనాలను నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, చలాన్లు విధిస్తామని చింతకాని యస్. ఐ వీరేందర్ ఓ ప్రకటనలో తెలియజేశారు.పందిళ్ళపల్లి గ్రామ శివారు పెట్రోల్ బంక్ సమీపంలో నిలిపివుంచిన పలు లారీలకు చలాన్లు విధించామని వాహనదారులు ఈ విషయాన్ని గమనించి అకారణంగా వాహనాలను పార్క్ చేయవద్దని ఆయన అన్నారు.నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.




## కేంద్ర మంత్రి గడ్కరి చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న డాక్టర్ ఎడెల్లి కావ్య

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 14, (మనసాక్షి గొంతుక):స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని రాఘవాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ ఎడెల్లి కావ్య ఫార్మసీ, ఫార్మకోగ్నసి విభాగంలో డాక్టరేట్ ను చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి చేతుల మీదుగా అందుకున్నారు. ఈసందర్భంగా కావ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టినా మొక్కవోని ధైర్యాన్ని అందించిన కుటుంబ సభ్యులు సహకారంతో విజయం సాధించానని అన్నారు. డాక్టరేట్ అందుకున్న కావ్యను వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మిత్రులు అభినందించారు.

# ఈనెల 15న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 14 హైదరాబాద్ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోవడంతో పాటు హైకోర్టు కూడా స్థానిక సంస్థల పట్ల రిజర్వేషన్ పై స్టే విధించడానికి నిరసిస్తూ ఈనెల 15 వ తేదీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల,, నియోజకవర్గ,,జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత హైకోర్టు జోక్యం చేసుకొని బీసీ రిజర్వేషన్ పై స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ బీసీ శ్రేణులు ఆందోళన కార్యక్రమాలలో పాల్గొనాలని, అలాగే బీసీల పట్ల వ్యతిరేక వైఖరితో కోర్టులో వ్యాజ్యం వేసిన వారు వాపస్ తీసుకొని బీసీలకు సహకరించాలని ఆయన కోరారు



## ఘనంగా డా.కోట రాంబాబు దంపతుల పెళ్లి రోజు వేడుకలు

మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్మధిర లోని స్థానిక కేవిఆర్ హాస్పిటల్ అధినేత ప్రముఖ వైద్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు డా.అరుణ కుమారి దంపతుల వివాహ వేడుకలను ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారి దంపతులను శాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోట జయరాజు, కొమ్ము శ్రీను,కోట రామారావు, జానపాటి భాస్కరరావు,కోట డేవిడ్,మేకల రమేష్,సుభాష్, ఇరుగు పుల్లారావు,అనూష్, పూర్ణయ్య,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పటాకుల అమ్మకానికి పర్మిషన్ తప్పనిసరి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలికంగా పటాకుల దుకాణాలు ఏర్పాటు చేసు కునేందుకు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలని, పర్మిషన్ కోసం దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పటాకుల అమ్మకాలకు దుకాణదారులు 16వ తేదీలోగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందస్తు అనుమతులు లేకుండా పటాకుల షాపులు ఏర్పాటు చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. నిబంధనలు పాటించని దరఖాస్తులు తిరస్కరించారని 16 అక్టోబర్, 2025 తర్వాత సమర్పించిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోం అని సీఐ స్పష్టం చేశారు. వివరాలకు వెబ్ సైట్ లేదా శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని తెలిపారు.




# పోలీస్ అధికారులకు ప్రతిభ పురస్కారాలు..

## పతకాలు సాధించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్



మన సాక్షి గొంతుక న్యూస్// ప్రతినిధి మంద అశోక్తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం మరియు నూతన సంవత్సరం సందర్భంగా 2024-2025 రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను పలువురు పోలీస్ సిబ్బందికి పతకాలు లభించాయి.పతకాలు పొందిన వారిలో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు,టౌన్ ఏసీపీ రమణమూర్తి,సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజుతో పాటు పోలీస్ సిబ్బంది వున్నారు.మహోన్నత సేవ పతకం(01),ఉత్తమ సేవ పతకం(05),సేవ పతకం(64), ఉత్కృష్ట పతకాలు(12) సాధించారు.ఈ నేపథ్యంలో మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా 82 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు అందజేసి అభినందించారు.ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య,ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.

# సమన్యాయం ప్రకారం మీ సీఎం పదవి సంవత్సరం బట్టికి లేదా వివేక్ కి ఇవ్వాలి

## మాల మహానాడు,రాక్స్ జాతీయ అధ్యక్షులు డా.,ఆర్ ఎస్ రత్నాకర్




మన సాక్షి గొంతుక న్యూస్లి: లిమంచిర్యాలమోడీ, బీజేపీ,కాంగ్రెస్ టిడిపి,ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యతపై దేశవ్యాప్తంగా జరుగుతున్నది చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర అని మాల మహానాడు మరియు రాక్స్ నేషనల్ ప్రెసిడెంట్ డా. ఆర్.ఎస్. రత్నాకర్ తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సి వర్గీకరణను సమన్యాయం కోసం చేశామని చెప్పుకోవడం తనకి తగదని అన్నారు.నిజంగా దళితులకు సమన్యాయం చేయాలని మీకు ఉంటే మీ ముఖ్యమంత్రి పదవిని ఒక్క సంవత్సరం మా బట్టి విక్రమార్క కి,ఒక్క సంవత్సరం మా వివేక్ కి ఇవ్వాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసీఆర్ ఎస్సీ వర్గీకరణ కోసం ఒక్క మాట కూడా మాట్లాడకపోగా, కొత్తగా అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి మూడు శుక్రవారాలు కూడా గడవకముందే ఈ వర్గీకరణ విషయంలో అంత తొందరగా నిర్ణయం తీసుకోవడం ప్రజాస్వామ్యానికి, దళిత సమానత్వానికి నష్టం కలిగించే చర్య అని ఆయన విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీరు సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ పాటించారా?ఎంపిరికల్ డేటా మీ దగ్గర ఉందా?మీరు కాంగ్రెస్ ముఖ్యమంత్రా? లేక బీజేపీ ముఖ్యమంత్రా?" అని డా.,ఆర్ ఎస్ రత్నాకర్ ప్రశ్నించారు.ఈ ఎస్సీ వర్గీకరణ మొదటగా పంజాబ్, హర్యానాలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే ప్రారంభించింది. ఆ బీజాన్ని దేశవ్యాప్తంగా పండించినది మోడీ ప్రభుత్వం. వాస్తవానికి ఈ వర్గీకరణ వల్ల వందలో నలుగురికి మాత్రమే ప్రయోజనం కలుగుతోంది. దేశంలోని 1108 ఎస్సీ కులాలకు ఈ నలుగురి లాభాలు ఎలా పంచుతారు మోడీ జి ? అని ఆయన ప్రశ్నించారుఅలాగే తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు నాలుగు సీట్ల ప్రయోజనాలు ఎలా పంచుతారు చంద్రబాబు, రేవంత్ రెడ్డి? అని ప్రశ్నించారు. ఇది దళితుల ఐక్యతను పగలగొట్టే కుట్ర కాదా?" అని ఆయన వ్యాఖ్యానించారుమాల వర్గం పట్ల ఈర్ష్య, ద్వేషం ప్రదర్శిస్తూ రేవంత్ రెడ్డి మాలల అన్యాయంపై నోరు మెదపకపోవడం దురదృష్టకరం అన్నారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు పొందిన కొంతమంది మాల ఉద్యోగులు, నాయకులు కూడా జాతి పట్ల కాకుండా పార్టీల పట్ల విశ్వాసంగా ఉండటం వలన ఈరోజు మాల వర్గం తెలుగు రాష్ట్రాల్లో తన ఉనికినే కోల్పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా కళ్ళు తెరచి, మాల ఐక్యత కోసం, మన హక్కుల కోసం శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలి అని. ప్రజలే నిర్ణయం తీసుకుంటే ఏ చట్టమైనా వెనక్కి తీసుకోవాల్సిందే కాబట్టి న్యాయమైన మన పోరాటంలో మాలలందరు ముందుకు రావాలని డా.,రత్నాకర్ పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో బల్లెం లక్ష్మణ్, కామన్ ప్రభాకర్ రావు, మిరియాల బాలశౌరి, బొజ్జ శరత్, శ్రీనివాస్ రావు,పురుషోత్తం, రాజు, కొప్పుల ప్రేమ్ బాబు, నెల్లి సూరిబాబు, కామా ప్రభాకర్, కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్

## అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు

## ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 14, (మనసాక్షి గొంతుక):కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలసి ఎంపి, ఎమ్మెల్యే 256 మంది లబ్ధిదారులకు పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల స్వంత ఇంటి కళను సాకారం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. నియోజకవర్గంలో 3500 ఇళ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇప్పటి వరకు 3360ఇళ్లకు మంజూరు పత్రాలు అందజేశామని అందులో 95శాతం ఇల్లు పనులు ప్రారంభమై వివిధ దశలలో ఉన్నాయన్నారు. రాబోయే 2,3 నెలలలో మరో 3,500ఇళ్లు రాబోతున్నాయని అర్హులైన వారు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. బిల్లుల విషయంలో అధికారులు లబ్ధిదారులకు అందుబాటులో ఉంటూ సకాలంలో బిల్లులు వచ్చే విధంగా సలహాలు సూచనలు చేయాలని సూచించారు.

## ఎంపి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ



కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళల పక్షపాతిగా నిలిచిందని ఎంపి డాక్టర్ కడియం కావ్య అన్నారు. మహిళలు బాగుపడితేనే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ, హన్మకొండ జిల్లాల హౌసింగ్ పీడీలు మాత్రు నాయక్, హరికృష్ణ, ఆర్డీవో వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఏఈ అఖిల, పార్టీ శ్రేణులు భూర్ల శంకర్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపల్లి గ్రామంలో, ప్రజలతో సమావేశమైన మనాలి ఠాకూర్



మన సాక్షి గొంతుక గోదావరిఖనిఅంతర్గాం మండలం.సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు.సమావేశంలో వారు ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి వివరించి, ఆ పథకాల ప్రయోజనం ప్రతి అర్హుడికి చేరేలా చూస్తామని చెప్పారుప్రజలందరికి అవగాహన కల్పిస్తూ,ఎవరైనా అర్హులు అయినప్పటికీ పథకాల లబ్ధి పొందకపోతే ఆ సమస్యను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్తే వెంటనే అధికారులతో చర్చించి వారికి లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుంటారనిప్రతి సమస్యకు తక్షణమే పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తారని చెప్పారు.

# ఓట్ చోర్ సంతకాల సేకరణ సమతా ప్రకాష్

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14)-మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కందుల సమత




ప్రకాష్మహేశ్వరం నియోజకవర్గం అత్యధికంగా సంతకాల సేకరణ జరిగింది.సామాజిక న్యాయం కోసం ఓటు చోరీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి పార్టీలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు జ్యోతి భీమ్ భరత్ పిలుపు ఇచ్చిన విషయం తెలిసిందే ఓట్ చోరీ కి వ్యతిరేక పోరాటానికి మద్దతుగా ప్రతి గ్రామంలో 100 సంతకాలు సేకరించామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ రాష్ట్రంలోనే మన జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని తెలుపుతూ మహేశ్వరం కాన్స్టెన్సీ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో 10 వేల పైచిలుకు సంతకాల సేకరణ జరిగినట్టు తెలిపారు సంతకాల సేకరణ యొక్క లిస్టును ఈరోజు గాంధీభవన్లో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి బింబారత్ కి అందివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కందుల సమతా ప్రకాష్ బడంగ్పేట్ మున్సిపల్ అధ్యక్షురాలు అమృత నాయుడు మీర్పేట్ అధ్యక్షురాలు పద్మశ్రీ కందుకూరు మండల అధ్యక్షురాలు కవితా రెడ్డి సుశీల ప్రభావతి రవళి సంగీత అరుణ రమాదేవి రజిత నాయకులు మొదలు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఫ్యూచర్ సిటీ పక్కనే గుంతల రోడ్లు..

## కోళ్లపడకల్ ప్రజలకు ఇబ్బందులు



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కోళ్లపడకల్ గ్రామంలో సర్పంచులు లేకపోవడంతో,అభివృద్ధి పనులు ఆగిపోయి గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఫ్యూచర్ సిటీకి పక్కన ఉన్న ఈ కోళ్లపడకల్ గ్రామంలో కనీస రోడ్లు కూడా లేవు.ముఖ్యంగా 9,10వ వార్డులో ఈదమ్మ%-%పోచమ్మ గుడి వైపు వెళ్లే రోడ్డులో గుంతలు,నీరు,బురద తో ప్రమాదకర స్థితి ఏర్పడింది,ఇంటిదగ్గర నుంచి పొలానికి,బజార్ కి వెళ్లాలంటే పాదచారులకు ఇబ్బంది తలెత్తుతోంది.అలాగే గ్రామం నుంచి సిద్ధాపూర్ వైపు రోడ్డు గుంతలతో నిండిపోయింది,దీనికి కారణం కంకర్ మిషన్ మరియు ఇటుకల లారీలు, మట్టి%-%ఇసుక తరలించే వాహనాలు, పరిమితికి మించిన లోడు మరియు వేగంతో సిద్దపూర్ టు హైదరాబాద్ స్పీడుకు మించిన లారీలు వేగం, కారణంగా రోజూ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



# హెడ్ కానిస్టేబుల్ పై దాడి చేసిన నిందితులు రిమాండ్

తిరుమలాయపాలెం అక్టోబర్ 15//మన సాక్షి గొంతుక న్యూస్//తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ నందు నిన్న పెళ్లి జంటపై పోలీస్ హెడ్ కానిస్టేబుల్ పై దాడికి పాల్పడిన ఆంగోత్ వివేక్, గుగులోత్ నవీన్ %=/శీ% ఇద్దరిదిరఘునాథపాలెం,వి.వెంకటాయ పాలెం గ్రామం భూక్యా శంకర్ %=/శీ% నేలకొండపల్లి మండలం మంగాపురం తండా అను ముగ్గురిని మంగళవారం పోలీస్ స్టేషన్ నందు కూసుమంచి సిఐ సంజీవ్ ,తిరుమలాయపాలెం ఎస్ఐ కూచిపూడి జగదీష్ లు కౌన్సిలింగ్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరచడం జరిగిందని తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు



## మొదటి స్థానంలో నిలిచిన రంగారెడ్డి

# జిల్లా మహిళా కాంగ్రెస్:

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):ఓట్ చోరికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ విజయవంతం అయిందని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 20వేల పైచిలుకు సంతకాల సేకరణ జరిగింది. సామాజిక న్యాయం కోసం ఓటు చోరీకి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ గారు చేస్తున్న పోరాటానికి పార్టీలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు పిలుపు మేరకు శ్రీజ్యోతి భీమ్ భరత్ పిలుపు ఇచ్చిన విషయం తెలిసిందే! ఓట్ చోరీకి వ్యతిరేక పోరాటానికి మద్దతుగా ప్రతి గ్రామంలో 100 సంతకాలు సేకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నుంచి నాయకులు మొదలు కార్యకర్తలు దాకా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఈ విజయానికి నాతో పాటు సహాయా సకరాలు అందించిన జిల్లా నాయకురాళ్ళు, నియోజకవర్గ అధ్యక్షురాలు, బ్లాక్ మండల మున్సిపల్, అధ్యక్షురాలు కార్యకర్తలకు శ్రీజ్యోతి బీమ్ భరత్ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా సుబ్లేడు "సిఎస్ఐ" చర్చి పదో వార్షికోత్సవం.



తిరుమలాయపాలెం, అక్టోబర్ 15 //మన సాక్షి గొంతుక న్యూస్//



తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలోని సిఎస్ఐ చర్చి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని పదో వసంతం లో అడుగుపెట్టిన సందర్భంగా గ్రామంలో క్రైస్తవ సంఘం ఆనందోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ పాస్టర్ రెవరెండ్ పరిమళరావు (అయ్యగారు) రేఖ (అమ్మగారు) ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, దేవుని ఆశీర్వాదాలతో చర్చి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మహిళలు, పురుషులు, యువత, చిన్నారులు ఏసు ప్రభువుకు గీతాలు సమర్పించి, చర్చిని పండుగ వాతావరణంగా మార్చారు. పాస్టర్ మాట్లాడుతూ, "ఈ దేవాలయం విశ్వాసుల ప్రేమ, ప్రార్థనలతో నిర్మించబడింది. పదో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ చర్చి దేవుని కృపతో మరింత సేవా కార్యక్రమాలు చేయాలని మనస్పూర్తిగా ప్రార్థిద్దాం" అన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు జరిపి, విశ్వాసులు సమిష్టిగా దేవునికి కృతజ్ఞతలు తెలిపారు. వేడుకల అనంతరం రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేసి అందరూ ఆనందంగా భోజనం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కీసర సంకీర్తన రెడ్డికి మహిళ సంఘస్తులు చేతుల మీదుగా సన్మానం చేశారు. కార్యక్రమంలో పాస్టర్ సెక్రటరీ గండమల్ల సుందరరావు, సువార్త సేవకులు గడమల్ల యేసయ్య, రిపోర్టర్లు కామల్ల వీరయ్య, మెట్టు రుద్రరాజు, కామల్ల కిరణ్, గండమల్ల రవీందర్, నేతగాని అక్షయ్, కామల్ల రామన్న, సైదులు, సందీప్, నేతగాని సురేష్, సంఘస్తులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ బాకీ తెలపండి బిఆర్ఎస్ నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల కేంద్రంలో మంగళవారం స్థానిక ఎన్నికల సన్నాహక కార్యక్రమం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగలవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో ముందస్తు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు పాశం గోపాల్ రెడ్డి హాజరయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, బాకీ ఉన్న విషయాన్ని తెలపాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయక.ఎన్నికల వేళ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పేరిట కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెడుతుందని ఆరోపించారు.పార్టీ అధిష్టానం సూచన మేరకు ఎంపికైన అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని, ఎన్నికల్లో కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటుందని,ఎన్నికల వేళ విభేదాలు వీడి, ఐక్యంగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ కార్యకర్తలను కోరారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని మేనిఫెస్టో అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను హామీల అమలుపై నిలదీయాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో వడ్లకు బోనస్ ఎక్కడ....



మనసాక్షిగొంతుక ప్రతినిధిగత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వడ్లకు ఒక క్వింటాల్ కూడా బోనస్ ఇవ్వలేకపోయినా మాజీ రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ప్రస్తుత ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి కి బోనస్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాసాపేట రవీందర్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చెరువులు నింపడం లేదు ,వడ్లకు బోనస్ రావడం లేదు అని మీడియాతో మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా సన్న వడ్లకు బోనస్ ఇచ్చి రైతన్నల కాంగ్రెస్ ప్రభుత్వమని నిరూపించుకుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తపస్పల్లి డ్యాం నిర్మించిన తర్వాత జీవో కు విరుద్ధంగా సిద్దిపేట ఏరియా కు మాజీ మంత్రి హరీష్ రావు మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నీళ్లను తరలించడం జరిగిందని ఈనాడు గుడి చెరువు తో పాటు మండలంలో ఉన్న చెరువులు నిండకపోవడానికి కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యే నే ప్రధాన కారణం అని అన్నారు. వడగండ్ల వర్షానికి బచ్చన్నపేట మండలంలో వందలాది మంది రైతులు నష్టపోతే అప్పటి రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ఒక్క రైతును పరామర్శించలేదు ఒక్కరికి నష్టపరిహారం చెల్లించలేదు అలాంటి మీరు ఈ ప్రాంత ప్రజలపై ప్రేమ ఉన్నట్లుగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు.అసెంబ్లీలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడి నీళ్ల తరలి వెళ్లకుండా పోరాటం చేయాలని కోరారు. అప్పటివరకు గ్రామాలలో ఓట్లు అడిగే నైతిక హక్కు ఎమ్మెల్యేకు లేదని తెలియజేశారు.ఈ సందర్భంగా గుట్ట డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి, గుర్రపు బాలరాజు, సుభాష్, వద్ది ఎల్లయ్య, మల్లయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుడికి అండగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఓ వృద్ధ వికలాంగుడు తన ఇబ్బందులను వివరించేందుకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చాడు.ఈ సందర్భంగా మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ని కలసి సహాయం కోరాడు.వికలాంగుడి పరిస్థితి తెలుసుకున్న సబితా ఇంద్రారెడ్డి వెంటనే స్పందించి, వారం రోజుల్లో బ్యాటరీతో నడిచే మూడు చక్రాల వాహనం అందజేస్తాను అని హామీ ఇచ్చారు.అలాగే మీకు,మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి,మాజీ కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ,పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల్ ఉపాధ్యక్షునిగా.. అమీర్పేట యాదగిరి ముదిరాజ్



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన అమీర్పేట యాదగిరి ముదిరాజ్.. బిజెపి మండల కమిటీలలో.. ఏకగ్రీవంగా మహేశ్వరం మండల వైస్ ప్రెసిడెంట్గా నియమించడం జరిగింది.. యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ... బిజెపి పార్టీ బాధ్యతలు అప్ప చెప్పినందుకు గాను తప్పకుండా సేవ చేసుకునే అవకాశం ఇచ్చిన కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ.. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో.. బిజెపి పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని తెలియజేస్తూ.. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో.. బిజెపి పార్టీ నుండే అధిక సంఖ్యలో అభ్యర్థులు గెలిచి.. ముందుకు వెళుతుందని.. తెలియజేస్తూ.. నాతో ఉన్న కార్యకర్తలను అభిమానులను బిజెపి నాయకులను.. ప్రతి ఒక్కరిని కలుపుకొని.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ యొక్క బాధ్యతను అప్పజెప్పినందుకు మండల సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసిన యాదగిరి ముదిరాజ్

# ధాన్యం అమ్మకాల్లో రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్





మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్: ధాన్యం అమ్మకాల్లో రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ కోరారు.మంగళవారం మండలం లోని పెంబర్తి గ్రామంలో పీఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు.అలాగే ప్రతి రైతు తమ వడ్లను ఆరబెట్టుకొని సెంటర్ కి తీసుకురావాలని,ధాన్యంలో తగు నాణ్యతా ప్రమాణాలు పాటించి ఏ గ్రేడ్ వడ్లకు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర రూ.2389, సాధారణ రకం వడ్లుకు రూ 2369 రూపాయలకు విక్రయించుకోవాలని అన్నారు.అదేవిధంగా రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు విక్రయించ వద్దు ప్రభుత్వ కొనుగోలు కేంద్రం లోనే వడ్లను విక్రయించాలన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని ప్యాక్స్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు.పీఏసిఎస్ సెంటర్ వద్ద రైతుల అవసరార్థం సీనియర్ నాయకులు డా.సి.హెచ్ రాజమౌళి తన వంతు సహాయంగా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.అందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ పెంబర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు బంద్రు సిద్దులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు.ధాన్యం తేమ శాతం 17 లోపు వచ్చేలా ఆరబోసి,వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.జిల్లా నాయకులు డా.రాజమౌళి,గోదల వంశీధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి,అంబాల శంకర్ గౌడ్,గొలుసుల దుర్గాచలం,సంకటి రామ్ చంద్రం,సంకటి యాదగిరి,మార్కెట్ డైరెక్టర్ శీలం కొండల్ రెడ్డి,ఎంబరి హన్మంత రావు,బండ ప్రభాకర్,బస్వరాజు మల్లేష్,అంబాల రఘునాథ్,పార్టీ యూత్ అధ్యక్షుడు భాను,ప్యాక్ డైరెక్టర్స్ భంగిమఠం నాగభూషణం,సంకటి సుశీల,డిసిఓ కోదండరాం,సీఈఓ రామ్మోహన్,ఎఇఓ రిషిత,హమలీలు రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డులో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అక్టోబర్ 14 మన సాక్షి గొంతుకు న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలోని రైతు వ్యవసాయ మార్కెట్ లో ఎటు చూసినా పిచ్చి మొక్కలతో పేరుకుపోవడంతో రైతులకు తిప్పలు తప్పవా అంటూ సదర్ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి కోసి ధాన్యం అమ్మడానికి వ్యవసాయ మార్కెట్ కి తీసుకువస్తే ఎక్కడ పోయాలి ఉన్న కాస్త మార్కెట్ యార్డు సిసి పూర్తిస్థాయిలో లేకపోవడంతో వివిధ గ్రామాల నుండి వచ్చే దాన్యాన్ని పోసేందుకు వచ్చిన రైతులు ఎటు చూసినా పిచ్చి మొక్కలతో పెరుకపోయింది. అంటు ప్రభుత్వాలు మారిన రైతుల గోసలు మాత్రం మారవా అన్నట్లు కనిపిస్తుంది అన్ని రైతులు వాపోతున్నారు మార్కెట్ యార్డ్ అంటే ధాన్యంతో ఉండేది కానీ ఇక్కడేమో మందుబాబులకు అడ్డాగా మారింది సీసాముక్క ల తో ఇదో తిప్పల వ్యవసాయ మార్కెట్ యాజమాన్యం ఇకనైనా స్పందిచాలని కోరుతున్న స్థానిక రైతులు.



వ్యవసాయ మార్కెట్ యార్డులో పిచ్చి మొక్కలతో పేరుకుపోయింది మార్కెట్ యార్డ్ పట్టించుకోవాలి వడ్లు మార్కెట్ కి వచ్చే సమయానికి సిద్ధంగా లేని మార్కెట్ యార్డ్ తక్షణమే చర్యలు తీసుకోవాలి

యువ వ్యవసాయ రైతు ఆవుల సాయి

# ఒంటరి మహిళపై బ్యాట్ తో దొంగ దాడి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):ఒంటరి మహిళపై దొంగ దాడి చేసి గొలుసు చోరీ ఐన ఘటన శంకర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన కుంబారి సిద్ధారెడ్డి హెూటల్ నిర్వాహకుడు. హెూటల్ సమీపంలోనే ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. అతని భార్య మంగళవారం మధ్యాహ్నం భర్తకు వంట చేసి లంచ్ బాక్స్ తీసుకురావడానికి ఇంటికి వెళ్ళింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళను ఓ దొంగ గమనించి ఇంట్లోకి చొరబడి ఆమె కళ్ళల్లో కారం కొట్టి, బ్యాట్ తో తలపై దాడి చేయగా తలకు రక్తస్రావం అయింది. ఆమె మెడలో ఉన్న 3.5 తులాల బంగారు గొలుసు లాక్కొని పారిపోతుండగా స్థానికులు పట్టుకుని, దొంగకు దేహశుద్ధి చేసి పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. పోలీసులు దొంగ నుండి బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. దొంగను పట్టుకున్న స్థానికులను సీఐ అభినందించారు.



# పేదంపేట్ గ్రామంలోని రైతు కూలీలను కలిసారు.

మన సాక్షి గొంతుక గోదావరిఖనిరైతు కూలీలతో ఆత్మీయంగా మాట్లాడి, వారి కష్టాలు, సమస్యలు తెలుసుకున్నారు.వ్యవసాయంలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.పొలాల్లో రైతులతో కలిసి నడుచుకుంటూ, వారి కృషిని అభినందించిన మనాలి ఠాకూర్ ,రైతు కుటుంబాల సంక్షేమం కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని తెలిపారు



# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన...

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు...

మన సాక్షి గొంతుక /తొర్రూర్ అక్టోబర్ 14.తొర్రూరు పట్టణంలో ఆరో వార్డుకు చెందిన మంగళ పెల్లి బాలాజీ తండ్రి మంగళపెల్లి కిష్టయ్య, అదేవిధంగా మంగళపల్లి యాకయ్య, మంగళపల్లి ప్రసాద్, మంగళపల్లి రవి గార్ల తండ్రి మంగళంపల్లి చిన్న వీరయ్య మరియు రెండో వార్డుకు చెందిన లెక్కల సత్తెమ్మ గార్లు ఇటీవల మరణించగా నేడు వారి నివాసాలకు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు విచ్చేసి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారి వెంట తొర్రూర్ మండల మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, తొర్రూర్ మండల మాజీ జెడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్, ఆరో వార్డు అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న, ధరావత్ జై సింగ్, మంగళపెల్లి ఆశయ్య, ధోనికెన కుమారస్వామి,పేర్ల జంపా, మంగళంపల్లి నాగరాజు, మంగళపల్లి (తోళ్ల )కృష్ణ, వేర్పుల రవి,మంగళపెల్లి సుధాకర్, గూడేల్లి దయాకర్, మంగళ పెల్లి స్వామి, అర్వపల్లి,ఎల్లయ్య, చంద్రయ్య, సోమయ్య ,వెంకటయ్య, మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే



మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ గోదావరిఖని పట్టణం చౌరస్తా ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న రూ.27 కోట్ల విలువైన షాపింగ్ కాంప్లెక్స్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రాజెక్టు పురోగతిని వివరణగా అడిగి తెలుసుకున్నారు. పనుల నాణ్యత, నిర్మాణ వేగం మరియు పారదర్శకతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %-% "గోదావరిఖని ప్రజలకు ఆధునిక వాణిజ్య సదుపాయాలు కల్పించడమే ఈ షాపింగ్ కాంప్లెక్స్ లక్ష్యం. ఇది ఒక వైపు నగర అభివృద్ధికి దోహదం చేస్తే, మరోవైపు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి," అని అన్నారు.ప్రజల్లో ఈ ప్రాజెక్టుపై మంచి ఆసక్తి నెలకొంది. ఇది పూర్తయిన తర్వాత గోదావరిఖని ప్రాంతం వ్యాపారాభివృద్ధిలో ఒక ప్రధాన కేంద్రంగా మారుతుందనే నమ్మకం వ్యక్తమవుతుంది

# పర్యాటకం అభివృద్ధికి 4-86 కోట్ల రూపాయల నిధులు మంజూరు




మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ఎర్రుపాలెం మండలం మామునూరు పేట చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేయుటకు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 4-86 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారు.అట్టి పనులు చేయుటకు సంబంధిత శాఖ అధికారులు డి ఇ ఎన్ రామకృష్ణ మధ్యాహ్నం స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మారాబత్తుల మోహన్ రావుతో కలిసి పనులకు సంబంధించిన మ్యాప్ ను చూపిస్తూ వివరించారు.అనంతరం చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అనుమతితో పనులు మొదలయితాయని తెలిపారు.వీరి వెంట టూరిజం ఏఈ నరేష్,కాంగ్రెస్ నాయకులు గంతాల లక్ష్మారావు,గంగారపు కృష్ణారావు,బండారు రామారావు,రాధాకృష్ణ,సర్వే అధికారులు తదితరులు ఉన్నారు..



# సంఘటన్ సీజన్ అభియాన్ కార్యక్రమం

మన సాక్షి గొంతుక గోదావరిఖనినరసింహ శివకిరణ్ గార్డెన్స్ లో లోక్ సభాపక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, మరియు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు మంథని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అధ్యక్షతన "సంఘటన్ శ్రీజన్ అభియాన్" కార్యక్రమం జరిగింది..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ , ఏఐసీసీ పరిశీలకులు డా.కే. జయ కుమార్, కేతురి వెంకటేష్, ఖాజా ఫక్రుద్దిన్ గారు పాల్గొన్నారు.అలాగే (డిపి సిసి) జనరల్ సెక్రటరీ రాజేష్ కాశీపాక కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమం ద్వారా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, మంథని, అంతర్గం మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా లోని ధర్మారం, రామగుండం మండలం అధ్యక్షులు, మరియు రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులనుపార్టీ శ్రేణుల మెజారిటీతో ప్రకటించడం జరుగుతుంది.."సంఘటన్ శ్రీజన్ అభియాన్ తెలంగాణ" %-% పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యు ఐ నాయకులు, ఎస్సి, బీసీ సంఘాల నాయకులు మరియు మాజీ ఎం.పి.పి, జడ్పీటీసీ,సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పోరేటర్లుభారీ సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు..





మన సాక్షి గొంతుక గోదావరిఖనితెలంగాణ అనగా రేషన్ డీలర్ల కమిషన్ల బకాయి విడుదల కోసము తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు నిన్న సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర కలసి కమిషన్ డబ్బుల గురించి అడగడం జరిగింది..కానీ వారు ఏ రోజున కమిషన్ డబ్బులు వేస్తామో తెలియజేయలేదు తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో కలిసి రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మరియు సివిల్ సప్లై శాఖ మంత్రి వర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారిని మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు ధనసరి అనసూయ అలియాస్ సీతక్క మరియు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు గార్లను కలిసి రేషన్ డీలర్ల సమస్యలపై గౌరవ వేతనం 5000 రూపాయలులిమరియు=క్వింటాల్ కి కమిషన్ 300 రూపాయలకు పెంచవలసిందిగా.. కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర కమిషన్ రూపాయలు ఒకే విడత ద్వారాడీలర్ ల అకౌంట్లోకి మరియు డీలర్లకు హెల్త్ కార్డులు తదితర అంశాలపై వివరణ ఇవ్వడంజరిగింది మంత్రి వర్యులు తక్షణమే సానుకూలంగా స్పందిస్తూ కేంద్ర కమిషన్ డబ్బులు పడే విధంగా చూస్తాను అని.తెలిపారు మరియు డీలర్ డిమాండ్ల కూడా అతి త్వరలో తీరుస్తానని తెలిపారు ...తొందర్లో కమిషన్ డబ్బులు పడకపోతే రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు అన్ని జిల్లాల అధ్యక్షులతో సమావేశం ఏర్పరచి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని తెలుపారూ ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణగౌడ ములుగు జిల్లా అధ్యక్షులు రవి..రంగారెడ్డి జిల్లా డీలర్లు విజయ్ సూర్య భాను గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఎక్కువ డబ్బులు వసూలు చేయరాదు



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 14 చేగుంట మండల తహాశీల్దార్ కార్యాలయములో మండలములోని ఉన్న అన్ని మీసేవ, ఇంటర్నెట్ సెంటర్ వారితో తహాశీల్దార్ మీటింగ్ పెట్టడం జరిగినది. వారి వద్దకి వచ్చిన దరఖాస్తుదారులను భూ భారతి, కళ్యాణ లక్ష్మీ ఇతర మీసేవ ధృవపత్రముల విషయములో దరఖాస్తూకు చెల్లించాల్సిన డబ్బులకంటే ఎక్కువ డబ్బులు వసులు చేయకూడదు. మీసేవ ధృవపత్రముల విషయములో దరఖాస్తూ చేసిన రెండు రోజులలో సంబందిత దరఖాస్తులు కార్యాలయములో ఇవ్వాలి. భూ భారతి స్లాట్ బుక్,భూముల విషయములలో ఎవరు దలారులు, మధ్యవర్తిత్వం పనులు చెయ్యరాదు. ఎవరైనా వీటికి విరుద్ధంగా చేసినచో చట్ట పరమైన చర్యలు తీసుకొని మీ యొక్క మీసేవ , ఇంటర్నెట్ సెంటర్ల పై రిపోర్ట్ వ్రాసి పై అధికారులకు నివేదిక పంపుతామని హెచ్చరించనైనది

# అక్రమ ఇసుక రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు

టి.జి.ఎం.డి.సి. మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల ప్రాజెక్టు అధికారి పి.రామకృష్ణ



మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాలజిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టి.జి.ఎం.డి.సి. మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల ప్రాజెక్టు అధికారి పి.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుక మాఫియా కొనసాగుతుందని, అధికారులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నారని సామాజిక మాధ్యమాలలో వస్తున్న అవాస్తవ కథనాలలో ఎలాంటి నిజం లేదని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగంసమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రవాణా పారదర్శకంగా లబ్ధిదారులకు అందుతుందని, ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. అసంబద్ధమైన, అవాస్తవ ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు.